### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు

హైదరాబాద్,జూబ్లీహిల్స్ బైపోల్ లో కాంగ్రెస్ కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్ లతో మంత్రి వివేక్, అజారుద్దీన్ , కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్ లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం.. జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు

# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి: 10 సంచిక :217 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: బుధవారం 05-11-2025 పేజీలు:4 వెల: 2.00

## జూబ్లీహిల్స్ పై రేవంత్ రెడ్డి మొండిపట్టు..



హైదరాబాద్,జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు సాధారణంగా చిన్నపాటి ఎన్నికలుగా కనిపించినా, తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఇవి ప్రతిష్టాత్మక పోరాటంగా మారిపోయాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇది తన నాయకత్వం, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరోసారి నిరూపించే పరీక్షగా మారింది. అందుకే ఈ ఉపఎన్నికను రేవంత్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

ప్రభుత్వ పనితీరుపై 'మినీ రిఫరెండం'

2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అదే జోష్‌తో మళ్లీ రంగంలోకి దిగారు. "ఈ ఎన్నిక సాధారణం కాదు, ఇది ప్రభుత్వ పనితీరుపై ప్రజల రిఫరెండం" అని బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలతో రేవంత్ కూడా ఈ పోరును సీరియస్‌గా తీసుకున్నారు. దీనిని కేవలం ఉపఎన్నికగా కాకుండా 'మినీ అసెంబ్లీ ఎన్నిక'గా భావించి, ఏ పరిస్థితిలోనూ కాంగ్రెస్ విజయం సాధించాలన్న సంకల్పంతో ముందుకు సాగాలని ఆయన తన పార్టీ నేతలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.

రేవంత్ రెడ్డి కఠిన వ్యూహం: ప్రతీ బూత్‌కు బాధ్యత

జూబ్లీహిల్స్ గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి పకడ్బందీగా రూపొందించిన కార్యాచరణ, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ వ్యూహంలో కఠినమైన బాధ్యతలు, కచ్చితమైన సమన్వయం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రతి 100 మంది ఓటర్ల బాధ్యతను ఒక ఎమ్మెల్యేకు అప్పగించారు. ప్రతి 7 నుంచి 8 పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించే బాధ్యతను ఒక మంత్రి లేదా రాష్ట్ర స్థాయి నాయకుడికి అప్పగించారు. ప్రతి రోజు కనీసం 250 ఇళ్లలో ఇంటింటి ప్రచారం తప్పనిసరి చేశారు. ప్రతి రాష్ట్ర నాయకుడు 20-30 మంది బృందంతో ప్రచారం చేయాలి. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు తాము ఉన్న ప్రాంతాల్లో డివిజన్ వారీగా పర్యవేక్షణ చేయాలి. ప్రచార గడువు ముగిసే నవంబర్ 9 వరకు మంత్రులు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు పిలిస్తే వెంటనే హాజరు కావాలి. నామినేటెడ్ పదవుల నాయకులు ఏడు రోజుల పాటు ప్రజల మధ్యే ఉండాలి. ఈ కఠినమైన ప్రణాళికతో ఓటు శాతం పెంచడం, బూత్ స్థాయిలో కచ్చితమైన ప్రణాళికతో పని చేయించడం రేవంత్ లక్ష్యం.

ఉద్దేశం స్పష్టం: కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు

ఈ ఉపఎన్నికను రాజకీయ ప్రతిష్ట పోరాటంగా మార్చడం వెనుక రేవంత్ రెడ్డి లక్ష్యం స్పష్టంగా ఉంది. జూబ్లీహిల్స్ ఫలితం కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు సూచించేలా ఉండాలి. తన నిర్ణయాత్మక ధోరణి చూస్తుంటే, ఈ ఉపఎన్నికను కేవలం స్థానిక పోటీగా కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో మరో మలుపు తిప్పే ప్రయత్నంగా మలచినట్లు స్పష్టమవుతోంది. "రేవంత్ పట్టుబడితే అంతే" అన్న మాట ఇప్పుడు కాంగ్రెస్ నేతల నినాదంగా మారింది. జూబ్లీహిల్స్ ఫలితం ఎటు వైపు వాలుతుందో తెలియాలంటే నవంబర్ 9 వరకు వేచి చూడాల్సిందే.. కానీ ఒక విషయం మాత్రం ఖాయం, రేవంత్ ప్లాన్ ఈసారి మామూలుగా లేదుగా!

## పత్తి సేకరణకు ఇన్ని ఆంక్షలా?

హైదరాబాద్: కేంద్ర ప్ర భుత్వ విధానాలు పత్తి రైతుల పాటి శాపాలుగా మారుతున్నాయని మంత్రి తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు నిబంధనలు మార్చాలని సోమవారం కేం ద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, సిసిఐ చైర్మన్ లలి త్ కుమార్ గుప్తాకు లేఖ రాశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే పత్తిపై ఎత్తివేసిన సుంకాల వల్ల, పత్తి రైతులకు గిట్టుబాటు ధర రావట్లేదన్నారు. సిసిఐ ద్వారా రైతులు మద్ధతు ధరకు అమ్ముకోవచ్చు అనుకుంటే కిసాన్ కపాస్ లో రిజిస్ట్రేషన్, జిన్నింగ్ మిల్లులో ఎల్1, ఎల్2 అని విభజించి, రైతులకు సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లు వస్తుందో, రాదో అన్న సంశయంలో ఉంచారని, తేమ 8 నుంచి -12 శాతం మాత్రమే అంటూ ఇష్టారీతిన నిబంధనలు పెట్టారని మండిపడ్డారు.రైతులు ఎంతో వ్యయప్రయాసల కోర్చి, సిసిఐ నిబంధనలన ప్రకారం కొనుగోలుకు తీసుకెళుతుంటే, ఇప్పుడు కొత్తగా ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితి విధించడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ ప్రమాణాలను తెలియజేస్తుందని మంత్రి ఆరోపించారు. దేశంలో పత్తి రైతులు సుమారు కోటి మంది ఉన్నారని, రాష్ట్రంలో 44 లక్షల మంది వారి కమతాలు సగటున 1 నుండి 3 ఎకరాలు మాత్రమే అని మంత్రి తెలిపారు. ఇప్పటికే అధిక వర్షపాతం, తుపాన్ వలన పంట దెబ్బతిందని, తేమ 12 శాతం కంటే తక్కువ తీసుకురావడానికి రైతులు నానాతంటాలు పడుతున్నారని మంత్రి వివరించారు. కేంద్ర చౌక ధరలను, సబ్సిడి దిగుమతులకు అనుమంతించడం వలన మార్కెట్లో పత్తి రేటు ఆరు వేలకు పడిపోయిందని, ఈ క్రమంలో సిసిఐ మీద భరోసా ఉంచి రైతులు పత్తిని సిసిఐకు తీసుకొస్తుంటే సిసిఐ ప్రవేశ పెట్టిన నూతన నిబంధన రాష్ట్ర పత్తి రైతులకు ఆశనిపాతం లాంటిదన్నారు.డైరెక్టరేట్ ఆఫ్ ఎకనమిక్స్ స్టాటిస్టిక్స్ అంచనాల ప్రకారం రాష్ట్రంలో సరాసరి దిగుమతి 7 క్వింటాళ్లు ఉంటుందని, రైతు వద్ద అంతకంటే ఎక్కువ కొనమనడం ఏ మాత్రం సహేతుకం కాదని చెప్పడం కేంద్ర ప్రభుత్వానికి రైతుల



పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. తెలంగాణలో పత్తి వర్షాధారంగా చెల్క నేలల్లో ఇప్పటికీ పండిస్తూనే ఉన్నారని, ఎకరానికి 4 నుంచి 5 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని చెపుతున్నారని, నల్లరేగళ్లలో ఎకరానికి 15 క్వింటాళ్ల దిగుబడి తీస్తున్న రైతులు కూడా ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఇటువంటి నిబంధనలతో రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. కేంద్రం ఒకవైపు సుంకాలు ఎత్తివేసి, బహిరంగ మార్కెట్లో పత్తికి ధర పతనమయ్యేలా చేసిందని, ఇంకోవైపు సిసిఐ ద్వారా సవాలక్ష కొర్రీలు పెట్టిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని సిసిఐ, కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకరానికి 7 క్వింటాళ్ల నిబంధనను ఎత్తివేసి పాత పద్దతిలో పత్తి కొనుగోలు చేయాలని మంత్రి కోరారు. తేమ 20 శాతం ఉన్న పత్తిని సైతం సిసిఐ అధికారులు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు దిగుమతి సుంకాలు ఎత్తివేయడంపై పునరాలోచన చేయాలని మంత్రి కోరారు.

## జగన్ బిగ్ స్కెచ్..ఆ పార్టీలో పొత్తు, ఇక కూటమి చిత్తు,చిత్తే ?

అమరావతి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చాలా రసవత్తరంగా కొనసాగుతున్నాయి. ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొత్త వ్యూహాలు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమిని ఎదుర్కొనేందుకు పొత్తుల దారులు తొక్కేందుకు నిర్ణయం తీసుకున్నారట వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఏపీలో ఉన్న కమ్యూనిస్టు పార్టీలు అలాగే కాంగ్రెస్ పార్టీతో కలిసి నడిచేందుకు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నాడని సమాచారం అందుతుంది. ఈ మూడు పార్టీలను కలుపుకుని ముందుకు వెళితే ఓటు చీలకుండా ఉంటుందని జగన్ ప్రయత్నిస్తున్నారట. కూటమిని ఎదుర్కొనేందుకు ఏ ఒక్క ఛాన్సులు కూడా వదులుకునేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా లేడట. కాంగ్రెస్ పార్టీతో పాటు కమ్యూనిస్టులతో కూడా అడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నారట. ఈ మేరకు ఇప్పటినుంచే కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా డీకే శివకుమార్ తో టచ్ లోకి వెళ్ళారట జగన్మోహన్ రెడ్డి. ప్రస్తుతం బెంగళూరులోనే ఉంటున్న జగన్మోహన్ రెడ్డి తరచు DK శివకుమార్ తో మాట్లాడినట్లు తెలుస్తోంది.



జగన్మోహన్ రెడ్డి అనుకున్నట్లు ఈ ప్లాన్ సక్సెస్ అయితే కచ్చితంగా కూటమి చిత్తు కావడం గ్యారెంటీ అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అయితే ఇప్పటివరకు సింగిల్ గా పోరాడిన జగన్మోహన్ రెడ్డి%ా% ఇప్పుడు పొత్తులో భాగంగా ఎంత మేరకు సక్సెస్ అవుతారో చూడాలి.

## మంత్రి అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ కేటాయింపు



హైదరాబాద్ :రాష్ట్ర మంత్రి అజారుద్దీన్‌కు ప్రభుత్వం శాఖ కేటాయించింది. అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణస్వీకారం చేసిన నాలుగు రోజులకు అజారుద్దీన్‌కు శాఖ కేటాయించారు. మొత్తంగా రాష్ట్ర కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది.మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి.

మైనార్టీ సంక్షేమ శాఖతోనే సరిపెట్టిన రేవంత్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీల ఓట్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముస్లింకు హోంశాఖ ఇచ్చారు.

ఇప్పుడు కూడా హోంశాఖను నాకు కేటాయించి ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలి' అని అజారుద్దీన్ సీఎం రేవంత్‌ను కోరినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తనకు హోం శాఖ ఇస్తేనే ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాన్ని నమ్ముతారని, జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అనవసర చర్చలకు తావులేకుండా శాఖల కేటాయింపు వీలైనంత త్వరగా ముగించాలని అజారుద్దీన్ కోరినట్టు తెలిసింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి తన వద్ద ఉన్న కీలక శాఖలు ఎవరికీ ఇచ్చేది లేదని, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని చెప్పినట్టు సమాచారం. జూబ్లీహిల్స్‌లో ఓడినా పోయేదేమీ లేదు.. హోంశాఖ మాత్రం ఇంకొకరికి ఇచ్చే ప్రసక్తి లేదని తెగేసి చెప్పినట్టు ప్రచార అవుతున్నది. ఆ మేరకే అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.

## తిరుపతి,విశాఖలో ఇంజినీరింగ్ కాలేజీలు కొనుగోలు చేసిన తెలంగాణ మాజీ మంత్రి..



హైదరాబాద్,చామకూర మల్లారెడ్డి అలియాస్ మల్లన్న.. తెలంగాణ పొలిటీషియన్. అంతేకాదు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని పేరు. ఎంపీగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎంత ఫేమస్సో..ఆయన సరదా మాటలు, పంచ్ డైలాగులు కూడా బాగా ఫేమస్. ప్రస్తుతం ఆయన మేడ్చల్ నియోజకవర్గ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నారు.మల్లారెడ్డి తెలంగాణలో విద్యా సంస్థల్ని నడుపుతున్నారు. డీమ్డ్ యూనివర్శిటీలు. ఇంజినీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, స్కూల్స్ ఉన్నాయి. అయితే మల్లారెడ్డి తన విద్యా సంస్థల్ని దేశ మొత్తం విస్తరించే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన తొలి అడుగు వేశారు.. అది కూడా ఏపీలో కావడం విశేషం.ఏపీలో తన విద్యా సంస్థల్ని విస్తరించే దిశగా అడుగు పడింది. మాజీ మంత్రి మల్లారెడ్డి ఇవాళ తిరుమల శ్రీవారి సేవలో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా వేంకటేశ్వరుడి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల మాజీ మంత్రి మల్లా రెడ్డి కీలక ప్రకటన చేశారు. తాను తిరుపతిలో ఇటీవలే శ్రీ ఇంజినీరింగ్ కాలేజీని కొనుగోలు చేసినట్లు తెలిపారు. విశాఖపట్నంలో ఇటీవలే ఓ కాలేజీని కొనుగోలు చేశానని.. తిరుపతిలో సోమవారం రోజు కాలేజీని కొనుగోలు చేశానని, రిజిస్ట్రేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఆ తిరుమల శ్రీవారి దయతో తాను దేశమంతా యూనివర్సిటీలు, కాలేజీలు పెట్టబోతున్నట్లు చెప్పుకొచ్చారు. అంతేకాదు తెలంగాణలో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. అయితే మల్లారెడ్డి తిరుపతిలో శ్రీ కాలేజీని కొనుగోలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తిరుపతిలో శ్రీ కాలేజీని కొనుగోలు చేసిన మల్లారెడ్డి.. అక్కడ మల్లారెడ్డి బ్రాండ్‌తో విద్యా సంస్థను నడపాలని భావిస్తున్నారట. ఏపీలో మాత్రమే కాదు ఇతర రాష్ట్రాల్లో కూడా విద్యాసంస్థల్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నారట. గతంలో ఉన్న కాలేజీలను కొనుగోలు చేయడంతో పాటుగా కొత్తగా కూడా కొన్ని విద్యా సంస్థల్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారట. తాను ప్రజా సేవ చేయడానికి యూనివర్శిటీలు, కాలేజలు నడిపిద్దామనుకుంటున్నట్లు ఇటీవల మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. పాల మల్లారెడ్డిని కాస్త విద్యావేత్తగా ఎదిగానని..దేశవ్యాప్తంగా డీమ్డ్ వర్సిటీలు, ఆస్పత్రులు స్థాపించి పేద ప్రజలకు విద్య, వైద్యాన్ని అందిస్తానన్నారు. మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చెప్పినట్లుగానే విద్యా సంస్థల విస్తరణ చేపట్టారు.

## ప్రపంచాన్ని 150 సార్లు పేల్చగల అణ్వాస్త్రాలు ఉన్నాయి...

న్యూయార్క్: అణ్వాయుధ పరీక్షలు చేపట్టేందుకు జారీ చేసిన ఆదేశాలను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా వద్ద పుష్కలమైన అణ్వాయుధాలు ఉన్నాయని, ఈ ప్రపంచాన్ని 150 సార్లు పేల్చేంతగా ఆయుధాలు ఉన్నట్లు ఆయన అన్నారు. అయితే వాటిని యాక్టివ్ ట్రయల్స్ ద్వారా మెంటేన్ చేయాల్సి ఉందన్నారు. సీబీఎస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్ల తర్వాత మళ్లీ ఎందుకు అణ్వాయుధ పరీక్షలకు ఆదేశాలు జారీ చేశారని అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ రకంగా బదులిచ్చారు. ఆ అణ్వాయుధాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకోవాలని, ఇతర దేశాల తరహాలో తాము కూడా న్యూక్లియర్ వెపన్స్ పరీక్షిస్తామని, ప్రస్తుతం తాము మాత్రమే టెస్ట్ చేయడం లేదని, పరీక్షలు చేపట్టని దేశాల జాబితాలో తాము ఉండడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. అమెరికా చివరిసారి 1992లో అణ్వాయుధాన్ని పరీక్షించింది. ఒకవేళ మళ్లీ పరీక్షలు నిర్వహించాలంటే, వందల మిలియన్ల డాలర్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన ఆదేశాల్లో నిజమైన న్యూక్లియర్ పరీక్షలు ఉండవని ఎనర్జీ మంత్రి క్రిస్ రైట్ క్లారిటీ ఇచ్చారు. వాటిని నాన్ క్రిటికల్ పరీక్షలుగా పిలుస్తున్నట్లు చెప్పారు. రష్యా, చైనా దేశాలు సీక్రెట్‌గా అణు పరీక్షలు చేపడుతున్నట్లు ఇటీవల



ఆరోపించిన విషయం తెలిసిందే. కానీ ఆ రెండు దేశాలు తమ చివరి అణు పరీక్షలను 1990 దశకంలోనే నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన బురవెస్నిక్ క్రూయిజ్ క్షిపణి, పోసిడాన్ టార్పిడో పరీక్షల్లో అణ్వాయుధం వాడలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్ర పీస్కోవ్ తెలిపారు. ఒకవేళ ఇతర దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తే దాని ఆధారంగా తాము చేపడుతామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు.

## తెలంగాణలో మరో బస్సు ప్రమాదం.. 15 మందికి గాయాలు

కరీంనగర్:తెలంగాణలో ఆర్టీసి బస్సు ప్రమాదాలు తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, మిర్జాగూడ గేటు సమీపంలో సోమవారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో 19మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరవకముందే రాష్ట్రంలో మరో రెండు బస్సులు ప్రమాదలు చోటుచేసుకున్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట బ్రిడ్జ్ వద్ద ఆర్టీసి బస్సు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు.. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇక, నల్గొండ జిల్లా, వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్



బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టడంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న నలుగురు కూలీలకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.

## ప్రముఖులను విచారించండి.. ఏ2 సునీల్ యాదవ్



కడప: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాలన్న సునీత పిటిషన్‌పై CBI ప్రత్యేక కోర్టులో విచారణ జరగగా, ఏ2 నిందితుడు సునీల్ యాదవ్ తన కౌంటర్‌ను దాఖలు చేశాడు. కౌంటర్‌లో సునీల్ యాదవ్ పలు ముఖ్యమైన విషయాలను ప్రస్తావించాడు. CBI దర్యాప్తు కొనసాగించాలన్న సునీత పిటిషన్‌కు మద్దతు తెలిపారు. వివేకా కేసులో సంచలన అంశాలు వెలుగులోకి రావాలని, అనేకమంది ప్రముఖులను విచారించాల్సిన అవసరం ఉందని సునీల్ పేర్కొన్నాడు.కాగా, తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు.. నిందితులు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అయితే, సునీత దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని, తన వినతిని తిరస్కరించాలని నిందితులుగా ఉన్న ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఏ7 వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఏ8 కడప ఎంపీ అవినాష్ రెడ్డి న్యాయస్థానంలో ఇటీవల కౌంటర్ దాఖలు చేశారు. అయితే.. తాజాగా, సునీత రెడ్డి వేసిన పిటిషన్‌పై తనకు అభ్యంతరం లేదని సునీల్ ప్రస్తావించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## సంపాదకీయం

**బుధవారం 05-11-2025**

# జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి ?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు దూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాత్మకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్‌ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పులు ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్‌ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలిపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడరాదని లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నడదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన త ర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.

# సంధి కుదిరింది కానీ... సయోధ్య కాదు



దక్షిణ కొరియాలోని బుసాన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల సమావేశం సందర్భంగా వాణిజ్య సుంకాలు, ప్రతి సుంకాలపై వాదప్రతివాదాలు జరుగుతాయని చాలామంది భావించారు. అదేమీ లేకుండానే, ఆ భేటీలో తాత్కాలిక సంధి కుదిరింది. అంతా సద్దుమణిగింది. సుంకాల సమరంలో స్వల్ప విరామం వచ్చినట్లయింది.చైనా ఎగుమతులపై సుంకాలను తగ్గిస్తామని ట్రంప్ ప్రకటించారు. మత్తుపదార్థమైన ఫెంటానిల్ తయారీకి ఉపకరించే ముడి పదార్థాల ఎగుమతిపై సుంకాలను 20 నుంచి 10 శాతానికి తగ్గిస్తామన్నారు. దీనికి బదులుగా అమెరికా నుంచి సోయాబీన్, తదితర వ్యవసాయ సరకులను పెద్ద మొత్తాల్లో కొనుగోలు చేస్తామని చైనా ప్రకటించింది. ముఖ్యంగా అమెరికాకు మరో ఏడాదిపాటు అరుదైన ఖనిజాల ఎగుమతిని నిరాటంకంగా కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది. సెమీకండక్టర్ల తయారీకి, రక్షణ పరిశ్రమలకు, హరిత ఇంధన ఉత్పత్తికీ అరుదైన లోహాలు కీలకం. ప్రపంచంలో 80శాతం అరుదైన ఖనిజాల సరఫరా చైనా చేతుల్లోనే ఉంది. దీంతో డ్రాగన్‌పై ఎత్తిన సుంకాల కత్తిని అగ్రరాజ్యం తాత్కాలికంగా కిందకు దించింది. వాణిజ్య చర్చల్లో ఒక మెట్టు కిందకు దిగింది.వాణిజ్య యుద్ధంలో తాత్కాలికంగా లభించిన విరామాన్ని చైనా సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక సామర్థ్యాన్ని మరింతగా పెంచుకోనుంది. తన ఎగుమతుల కోసం అమెరికా మార్కెట్‌పై ఆధారపడాల్సిన అగత్యాన్ని తగ్గించుకునే అవకాశముంది. మరోవైపు ట్రంప్‌నకు చైనా మీద పైచేయి సాధించినట్లు తన ఓటర్లకు చాటుకోవడానికి వీలు చిక్కింది. చైనా నుంచి చవక సరకుల సరఫరా లేక అమెరికాలో ధరలు పెరిగి ప్రజలు సతమతమవుతున్నారు. ఈ సమయంలో తాత్కాలిక సంధితో పరిస్థితి కుదుటపడుతుందని ట్రంప్ ఆశిస్తున్నారు.

### స్వావలంబన బాటలో చైనా

ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడైనప్పటి నుంచి చైనా మీద ఉరుముతున్నారు. ఫిబ్రవరి 4వ తేదీన 10 శాతం ఫెంటానిల్ సుంకం విధించారు. ఫెంటానిల్ ముడి సరకుల ఎగుమతిని చైనా నిరోధించలేకపోయిందంటూ నెల రోజుల తరవాత సుంకాన్ని 20శాతం చేశారు. ఇతర సరకుల ఎగుమతులపై కూడా ఎడాపెడా ప్రతీకార టారిఫ్‌లు వేసి, చైనా సరకులపై సుంకాలను ఏకంగా 145శాతానికి చేర్చారు. డ్రాగన్ చూస్తూ ఊరుకోలేదు. అమెరికా ఎగుమతులపై సుంకాలను 125 శాతానికి పెంచేసింది. చైనాకు అమెరికా ఎగుమతి చేసే ఇంధనం, వ్యవసాయ సరకులపై తీవ్ర ప్రభావం చూపింది. డ్రాగన్ అమెరికా నుంచి సోయాబీన్, కోడి, పంది మాంసం, మొక్కజొన్న, గోధుమలను కొనడం ఆపేసింది. ఇది ట్రంప్ గ్రామీణ ఓటర్ల ఆదాయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది. అంతేకాదు, అమెరికా వ్యవసాయ కంపెనీల లైసెన్సులను చైనా రద్దుచేసింది. అమెరికాకు గాలియం తదితర అరుదైన ఖనిజాల ఎగుమతిపై కంట్రోళ్లు విధించింది. అమెరికన్ కంపెనీలైన మైక్రాన్, బోయింగ్‌లను బ్లాక్‌లిస్టులో చేర్చింది. క్రమంగా ముదిరిన వాణిజ్య యుద్ధం- ఆపిల్, సీమెన్స్ వంటి అమెరికా, ఐరోపా కంపెనీలను భారత్, వియత్నాం, మెక్సికో దేశాలకు తరలించేలా చేసింది. అయినా, చైనా ఆధిక్యమేమీ దెబ్బతినలేదు. అమెరికాకు 2025 మే నెలలో 2,880 కోట్ల డాలర్లుగా ఉన్న చైనా ఎగుమతులు సెప్టెంబరుకల్లా 3,430 కోట్ల డాలర్లకు ఎగబాకాయి. అమెరికా వినియోగదారులకు చవక చైనా వస్తువులు లేనిదే పూట గడవదని తేలిపోయింది. మరోవైపు అమెరికా సుంకాల దెబ్బకు భారత్ ఎగుమతులు 37శాతం తగ్గిపోయాయి. ఇండియాకన్నా తక్కువ సుంకాలు చెల్లించే దేశాలు ఆ మార్కెట్‌ను చేజిక్కించుకున్నాయి. సెమీకండక్టర్లలో అమెరికా, చైనాల మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. కృత్రిమ మేధకు అవసరమైన ఏ100, హెచ్100 చిప్‌లను అమెరికా కంపెనీ ఎన్విడియా తయారు చేస్తుంది. వీటిని చైనాకు విక్రయించరాదంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బైడెన్ గతంలో నిషేధించారు. దీంతో చైనా తక్కువ శక్తిమంతమైన హెచ్20 చిప్‌లను దిగుమతి చేసుకుని, వాటితో అవసరమైన పనితీరును రాబట్టుకుంది. ట్రంప్ హెచ్20తో సహా అన్ని రకాల చిప్‌ల ఎగుమతిని బంద్ చేశారు. కానీ అప్పటికే హువావై తదితర చైనా కంపెనీలు సొంతంగా ఎన్విడియాకు దీటైన చిప్స్ తయారు చేశాయి. చైనాలో ఎవరూ ఎన్విడియా చిప్స్ కొనవద్దని ఆ దేశ ప్రభుత్వం ఆదేశించింది. డ్రాగన్ ఎదుగుదలను అడ్డుకోవడానికి ట్రంప్ విధించిన ఆంక్షలు చివరికి చైనా స్వావలంబనకు దారితీశాయి. అమెరికన్ కంపెనీలకు చైనా అతిపెద్ద మార్కెట్. ట్రంప్ పుణ్యమా అని అది వాటి చేజారింది.

### అన్ని రంగాల్లో ఢీ అంటే ఢీ

చైనా, అమెరికాలు ఒకరిపై ఒకరు ఆధారపడటం తగ్గించుకోవాలని చూస్తున్నాయి. చైనాలో ప్రభుత్వ మద్దతుతో నడుస్తున్న పెట్టుబడిదారీ విధానం వేగంగా ఫలితాలనిస్తోంది. చైనా మేధోహక్కుల చౌర్యానికి పాల్పడుతోందనీ, తన దేశంలో పెట్టుబడులు పెట్టి కర్మాగారాలు నడపాలంటే పాశ్చాత్య సాంకేతికతలను తనకు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తోందనీ, ఇది అన్యాయమైన వాణిజ్య విధానమని అమెరికా రుసరుసలాడుతోంది. అమెరికా తన ఎగుమతులపై ఆంక్షలు విధించడం, ఇండో-పసిఫిక్‌లో క్వాడ్ పేరిట హడావుడి చేయడం తన ఎదుగుదలను అడ్డుకోవడానికేనని డ్రాగన్ ఆగ్రహిస్తోంది. దీంతో ఆర్థిక పోటీ కాస్తా సైనిక వ్యూహాత్మక పోరుగా మారిపోతోంది. నేడు అమెరికా, చైనాల పోటీ వాణిజ్యానికే పరిమితం కాకుండా అంతరిక్ష, డిజిటల్ సీమలకూ విస్తరించింది. అన్ని రంగాల్లో ఢీ అంటే ఢీ అనే పరిస్థితి నెలకొంటోంది. ఈ నేపథ్యంలో దక్షిణ కొరియాలోని బుసాన్‌లో రెండు దేశాల మధ్య కుదిరిన సంధి తాత్కాలికం మాత్రమే. సుంకాలు తగ్గించడం, వ్యవసాయ సరకుల ఎగుమతులపై ఆంక్షలు సడలించడం పరిస్థితిని కాస్త మెరుగుపరచినా చైనా ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానంపై అమెరికా అభ్యంతరం అలాగే ఉంది. ఒకటి మాత్రం నిజం- చైనాను ఏకాకి చేయాలనుకుంటే తానూ ఏకాకినైపోతానని అమెరికాకు తెలిసివచ్చింది. రెండు దేశాల మధ్య ఆర్థిక, సాంకేతిక రంగాల్లో యుద్ధాలకు ఇప్పుడు కాస్త విరామం వచ్చిందే కానీ పూర్తి సయోధ్య కుదిరే అవకాశం లేదు.

## బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

బాపట్ల,బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సత్యవతిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో కారు, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు మృతిచెందారు. మృతులను కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు (65), బేతాళం లక్ష్మి (60), గాదిరాజు పుష్పవతి (60), ముదుచారి శ్రీనివాసరాజు (54)గా గుర్తించారు.

# ఒడిశాకు తుఫాన్ల ముప్పు ఎందుకు ఎక్కువ?

ఒడిశా,ఒడిశా రాష్ట్రం తుఫాన్లకు అయస్కాంతంగా పనిచేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఇందుకు ఆ రాష్ట్ర భౌగోళిక పరిస్థితులు కూడా కారణం. బంగాళాఖాతంలో తుఫాన్లు ఏర్పడుతాయి. ఈ తుఫాన్లు వాయువ్య దిశలో పైకి ప్రయాణిస్తాయి. భారత భౌగోళిక పరిస్థితుల కారణంగాతుఫానులు సాధారణంగా అపసవ్య దిశలో తిరుగుతాయి. తూర్పు తీరంలోని రాష్ట్రాలు ఇతర తీరాలతో పోలిస్తే సాపేక్షంగా చదునైన మైదానభూమిని కలిగి ఉంటాయి. ఇవి గాలుల విక్షేపణను నివారిస్తాయి. ఒడిశా రాష్ట్రానికి అతి పెద్ద తీర ప్రాంతం ఉంది. దీని వల్ల కూడా తుఫాన్లకు ఈ రాష్ట్రం కేంద్రంగా మారుతోంది. ఫసిఫిక్ మహాసముద్రం మీదుగా ఏర్పడే తుఫాన్లను బంగాళాఖాతం కూడా ఆహ్వానిస్తుంది. ఎందుకంటే ఈ తుఫాన్లను ఆపే భూభాగం లేనందున మలేషియా, థాయ్ లాండ్, గల్ఫ్ మీదుగా బంగాళాఖాతంలోకి తుఫాన్లు ప్రవేశిస్తాయి. హిమాలయాలు, పశ్చిమకనుమలు ఈ గాలులు దాటకుండా అడ్డుకుంటాయి.దీంతో ఈ గాలులు ఇక్కడే తిరుగుతాయి. వాయువ్య భారత్ నుంచి వేడి గాలి బంగాళాఖాతం నుంచి తేమతో కూడిన గాలి కలవడంతో అల్పపీడన వ్యవస్థలను సృష్టిస్తుంది. దీంతో ఒడిశా తీరం తరచుగా తుఫాన్లకు గురవుతుంది. భౌగోళికంగా ఒడిశా పటంలో పూరీ నుండి భద్రక్ మధ్య ఉన్న భూభాగం సముద్రంలోకి కొద్దిగా బయటకు వెళ్లి ఉంటుంది. దీని వలన బంగాళాఖాతంలో తుఫాన్లకు కారణం అవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.

### తుఫాన్లు ఎప్పుడు వస్తాయి?

ఒడిశాలో జూన్ నుండి అక్టోబర్ వరకు తుఫాన్లు వస్తాయి. ప్రధానంగా జూన్, జూలై, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో తుఫాన్ల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. జూలై, ఆగస్టులలో అల్పపీడనాలు ఈ రాష్ట్రాన్ని ప్రభావితం చేస్తాయి. ఒడిశాకు బంగాళాఖాతం వెంట 480 కి.మీ తీర ప్రాంతం ఉంది. 1891 నుంచి 2020 వరకు ఈ రాష్ట్రం దాదాపు 110 తుఫాన్లకు గురైంది. బంగాళాఖాతం పెద్ద తుఫాన్లకు కారణం అవుతుంది. వాతావరణ కార్యకలాపాలను కేంద్రీకరించే గరాటు లాంటి ఆకారం దాని ప్రత్యేక స్థలాకృతి కూడా ఇందుకు కారణంగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు ఉష్ణోగ్రత కూడా కారణమే. బంగాళాఖాతం సాధారణంగా అరేబియా సముద్రం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలను నమోదు చేస్తుంది. ఇది కూడా ఒడిశా రాష్ట్రం ఎక్కువగా తుఫాన్లకు గురి అవుతోంది.

### ఒడిశాలో 95 ఏళ్లు విపత్తులే

గత 105 ఏళ్లలో 95 ఏళ్లు విపత్తు ప్రభావిత ప్రాంతంగా ఒడిశా ఉంది. అయితే తుఫాన్లు, లేదా కరవుకు ఒడిశా గురైంది. 50 ఏళ్లుగా వరదలు, 32 ఏళ్లుగా కరువు, 11 ఏళ్లుగా తుఫాన్లు రాష్ట్రాన్ని తాకాయి. 1891 నుంచి 1970 మధ్య దాదాపు 952 చిన్న, పెద్ద తుఫాన్లు సంభవించాయి. 451 టోర్నడోలను ఒడిశా ఎదుర్కొంది. 1901 నుంచి 1981 వరకు 380 తుఫాన్లు సంభవించాయి. ఇందులో 272 బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండాల ఫలితంగా సంభవించాయి. ఈ తుఫాన్లలో ఇరవై తొమ్మిది విధ్వంసకరమైనవి. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాలపై జరిపిన అధ్యయనంలో 1963 నుంచి 1999 మధ్య ఒడిశా 13 పెద్ద విపత్తులను ఎదుర్కొంది. ఈ తుఫాన్లలో 22, 228 మంది మరణించారని నివేదికలు చెబుతున్నాయి. 34 లక్షలకు పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. 2019లో ఒడిశాను తాకిన ఫణి తుఫాన్ రాష్ట్రంలో 9000



కోట్లకు పైగా విలువైన నష్టాన్ని కలిగించింది. 20,367 గ్రామాలు దెబ్బతిన్నాయి. 1.6 కోట్ల మంది ప్రజలు ఈ తుఫాన్లతో ఇబ్బందిపడ్డారు. బంగాళాఖాతంలో 121 ఏళ్లలో అంటే 1891 నుంచి 2011 వరకు 1301 తుపాన్లు ఏర్పడ్డాయి. ఇందులో 389 తుఫాన్లు ఒడిశా తీర ప్రాంతంలోనే తీరాన్ని తాకాయి. 1999 వచ్చిన అతి తీవ్ర తుఫాన్ కారణంగా ఒడిశా రాష్ట్రంలో సుమారు 10 వేల మంది చనిపోయారు. ఈ తుఫాన్ నుంచి ప్రజలు బయటపడడానికి ఏళ్లు పట్టింది. ఈ తుఫాన్ తర్వాత ఒడిశా రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. తుఫాన్ల సమయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ప్రజలను తరలించేందుకు వెయ్యికి పైగా తుఫాన్ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒడిశా విపత్తు యాక్షన్ ఫోర్స్ ను కూడా డెవలప్ చేశారు. ఇది దేశంలోనే ఫస్ట్ మల్టీపుల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్. ఈ టీమ్ కు అత్యవసర పరిస్థితులనైనా తీర్చేందుకు అన్ని ఆధునిక పరికరాలను సేకరించారు.

### ఉష్ణ మండల తుఫాన్లు ఎలా ఏర్పడుతాయి?

ఉష్ణమండల తుఫానులు అనేవి రెండు ఉష్ణమండలాల మధ్య ఏర్పడి అపసవ్య దిశలో తిరుగుతాయి. సముద్ర జలాల ఉపరితలం సూర్యుని కారణంగా వేడెక్కుతుంది. వెచ్చని సముద్ర జలాల ఉపరితలం నుండి వెచ్చని గాలి, తేమ పైకి లేచినప్పుడు ఎక్కువ గాలి లోపలి స్థలాన్ని నింపడానికి పరుగెత్తుతుంది. ఈ గాలి తేమతో పైకి లేచి వెచ్చని తేమతో కూడిన గాలి పైకి లేచే చక్రాన్ని సృష్టిస్తుంది. ఈ వ్యవస్థ ఎత్తు, పరిమాణంలో పెరుగుతుంది. ఇది విస్తరించి ఉష్ణమండల తుఫానుకు కారణమవుతుంది.భారతదేశానికి సమీపంలో అవి దేశానికి ఇరువైపులా ఏర్పడతాయి. బంగాళాఖాతంలో ఏర్పడేవి అరేబియా సముద్రంలో ఏర్పడే వాటి కంటే చాలా భిన్నంగా ఉంటాయి. అంతేకాదు సంఖ్యలో ఎక్కువ. తూర్పు ఆఫ్రికాలోని పర్వతాలు అరేబియా ద్వీపకల్పం వైపు చాలా గాలులను మళ్ళిస్తాయి. అరేబియా సముద్రం అంతటా వేడిని మరింత సమర్థవంతంగా వెదజల్లుతాయి. ఫలితంగా సముద్రంలోని ఈ భాగం సాపేక్షంగా చల్లగా ఉంటుంది. తక్కువ తుఫానులను ఉత్పత్తి చేస్తుంది. కానీ బంగాళాఖాతం చుట్టూ ఉన్న భూమి ఆకారం కారణంగా సముద్రంపై గాలులు నెమ్మదిగా కదులుతాయి, బలహీనంగా ఉంటాయి. వర్షాకాలం ముందు మార్చి-మే కంటే వర్షాకాలం తర్వాత అక్టోబర్-డిసెంబర్ కాలంలో తుఫానులు ఎక్కువగా వస్తాయి. వర్షాలకు ముందు వేడి, పొడి గాలి భూమి నుండి సముద్రంలోకి కదులుతుంది. ఇది వెచ్చని నీటి ఉపరితలం పైన ఉండి, గాలి,తేమ పెరుగుదలను అడ్డుకుంటుంది. వర్షాకాలంలో జూన్-సెప్టెంబర్ కూడా ఉష్ణమండల తుఫానులు ఏర్పడతాయి. కానీ నైరుతి రుతుపవనాల గాలులు వాటిని తుఫాను స్థాయికి బలోపేతం చేయడానికి అనుమతించవు.

# బార్క్ నకిలీ శాస్త్రవేత్తపై లోతైన విచారణ

న్యూఢిల్లీ, ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తిస్తున్న బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బార్క్ శాస్త్రవేత్తనని చెప్పుకుంటున్న నిందితుడు అక్తర్ కుతుబుద్దీన్ హుస్సైన్‌ను ఇటీవల ముంబై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడిది ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ అని పోలీసులు గుర్తించారు. అతడి సోదరుడు అదిల్‌ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. హుస్సైన్ సోదరులకు 1995 నుంచే అనుమానాస్పద రీతిలో వివిధ మార్గాల్లో నిధులు అందాయని ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. మొదట్లో లక్షల్లో చెల్లింపులు జరిగాయని, ఆ తరువాత ఇవి కోట్లకు చేరుకున్నాయని కూడా గుర్తించారు. భారత న్యూక్లియర్ వ్యవస్థలకు సంబంధించి సీక్రెట్ సమాచారం చేర వేసినందుకు నిందితులు ఈ డబ్బులు పుచ్చుకున్నట్టు అనుమానిస్తున్నారు. అక్తర్‌కు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు అకౌంట్‌లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయి. తానో సైంటిస్టు అని చెప్పుకున్నందుకు అతడిని 2004 దుబాయ్‌ను బహిష్కరించినట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఝార్ఖండ్‌లో తనకు తెలిసిన వారి ద్వారా ఆ సోదరులు పలు ఫేక్ ఐడీలను కూడా సమకూర్చుకున్నట్టు తెలిసింది. తమ పేరిట ఉన్న పలు బ్యాంకు అకౌంట్లను కూడా వారు క్లోజ్ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఇద్దరికీ ఐఎస్ఐతో లింకు ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లివచ్చినట్టు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన ఐడీలు మార్చుకుంటూ అక్తర్ సీక్రెట్ జీవితాన్ని గడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటి సాయంతోనే విదేశీ పర్యటనలు చేశాడని అనుమానిస్తున్నారు. అరెస్టు సమయంలో అతడి నుంచి స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్స్‌తో పాటు పాత బ్యాంకు అకౌంట్‌ల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులకు ఏయే మార్గాల్లో నిధులు వస్తున్నాయో తెలుసుకునేందుకు విస్తృత స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# ఏం జరుగుతోంది?

పాట్నా:బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరో వారం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లుఉన్న ఈ రాష్ట్రంలో విజయం దక్కించుకునేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తోంది. ఇక, బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే కూటమి కూడా తన వ్యూహాలు తను వేస్తోంది. అయితే.. నిన్న మొన్నటి వరకు మహాఘట్ బంధన్‌లో సీఎం పోస్టు వ్యవహారం వివాదం రేపింది. దీనికి వ్యూహాత్మకంగా కాంగ్రెస్ తెరదించేసింది.కూటమి అధికారంలోకి వస్తే.. ఆర్జేడీ యువ నాయకుడు, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ ముఖ్యమంత్రి అవుతారని తేల్చి చెప్పి.. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఆ వెంటనే ఎన్డీయే కూటమి కూడా అలెర్ట్ అయింది. తాము మరోసారి అధికారంలోకి వస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి, సుశాసన్ బాబుగా పేరు తెచ్చుకున్న నితీష్‌కుమార్‌కే ముఖ్యమంత్రి పీఠం అప్పగిస్తామని స్వయంగా బీజేపీ అగ్రనాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. ఇది ఎన్డీయే కూటమిలో ఉత్సాహం నింపింది.ఇక, రెండు కూటములు ఉత్సాహంగా ప్రచారం చేసుకుంటున్న సమయంలో ఎన్డీయేలో అనూహ్య పరిణామం ఏర్పడింది. కీలకమైన ముజఫర్‌పూర్ నగర్ నియోజకవర్గంలో ప్రచారం చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత.. అమిత్ షా బాంబు పేల్చారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా ఉన్న సామ్రాట్‌ను ఇప్పటికే డిప్యూటీ సీఎంగా ప్రకటించిన విషయం తెలిసిందే. అంటే.. మరోసారి ఎన్డీయే కూటమి గెలిస్తే.. సీఎంగా నితీష్‌కుమార్.. డిప్యూటీ సీఎంగా సామ్రాట్ వ్యవహరిస్తారు. సామ్రాట్.. బీజేపీ నాయకుడు. పైగా ఆర్ ఎస్ ఎస్ వాదిగా గుర్తింపు ఉంది.అయితే.. అమిత్‌షా మాత్రం.. ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే.. సామ్రాట్‌ను ప్రధాని మోడీ కీలకమైన పదవిలో కూర్చోబెడ తారంటూ.. కీలక ప్రకటన చేశారు. అంతేకాదు.. "మీరంతా సామ్రాట్ జీని డిప్యూటీ సీఎంగా చూడాలని అనుకుంటున్నారు. కానీ, ప్రధాని ఆలోచన వేరేగా ఉంది. సామ్రాట్‌ను అంతకు మించిన(డిప్యూటీ సీఎం) అగ్రస్థానంలో కూర్చోబెట్టాలని ఆలోచన చేస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారం రాజకీయంగా కాంగ్రెస్ కూటమికి అవకాశం కల్పించింది.ఇప్పటి వరకు నితీష్‌ను ముఖ్యమంత్రి చేస్తామని చెప్పిన ఎన్డీయే.. ఇప్పుడు సామ్రాట్‌ను తెరమీదికి తెచ్చిందని.. నితీష్ ఇక, ఆశలు వదులుకోవాల్సిందేనని ప్రచార పర్వంలో దంచికొడుతోంది. ఇది.. ఎన్డీయే కూటమిపై ప్రభావం చూపిస్తుందని పరిశీలకు లు చెబుతున్నారు. మరో వారం రోజులలోనే తొలిదశ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై నితీష్ కూడా అంతర్మథనంలో పడ్డారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ప్రజల సమాధానం ఇదే!

పాట్నా:బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన కూటములు తలపడుతున్న విషయం తెలిసిందే. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి, కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ హోరా హోరీగా పోరు సాగిస్తున్నాయి. రెండు దశల్లో జరగనున్న ఈ ఎన్నికలు నవంబరు 9, 11 తేదీల్లో జరగనున్నాయి. అయితే.. ఈ ప్రధాన కూటముల సంగతి అలా ఉంచితే.. మరో కీలక పార్టీ జన్‌సురాజ్ కూడా ఇప్పుడు తాము ప్రత్యామ్నాయ రాజకీయాలు చేస్తున్నామని చెబుతోంది. ఈ పార్టీ అధినేత.. మరెవరో కాదు.. దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోరే. పీకేగా రాజకీయ వర్గాల్లో పరిచయం ఉన్న ప్రశాంత్ కిషోర్.. బీహార్ ఎన్నికల్లో 243 స్థానాలకు గాను 200 స్థానాల్లో పోటీ చేస్తున్నారు. తన పార్టీ తరఫున విద్యార్థి, ఉద్యమ సంఘాల నాయకులకు అవకాశం కల్పించారు. అదేవిధంగా మేధావులు, మాజీ ఐఏఎస్‌లు కూడా ఒకరిద్దరు పోటీ చేస్తున్నారు. కీలకమైన పార్టీ అధినేతగా ఉన్న పీకే మాత్రం ప్రస్తుత ఎన్నికల్లో ఎక్కడా పోటీ చేయడం లేదు.ఇదిలావుంటే.. తమ పార్టీ ప్రత్యామ్నాయంగా మారుతుందని పీకే చెబుతున్నా.. బీహార్ ప్రజల్లో ఆమేరకు ఎక్కడా ఆశలు చిగురించడం లేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారం ప్రకారం.. జన్ సురాజ్ పార్టీ బీజేపీకి-బీ- టీమ్‌గా ఉందన్న వాదన బలంగా వినిపిస్తోంది. దీంతో జన్ సురాజ్ పార్టీ విషయాన్ని ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇదే విషయంపై పలు సర్వేలు ఆన్‌లైన్ ఓటింగ్ నిర్వహించాయి. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పీకే పార్టీ జన్‌సురాజ్ ఏమేరకు ప్రభావం చూపుతుందన్న దానికి ప్రజలు ఆశ్చర్యకరమైన మార్కులు వేశారు.

1) ప్రభావం చూపుతుందా? అన్న ప్రశ్నకు : 21 శాతం మంది ఔను అని సమాధానమిచ్చారు.

2) ప్రభావం చూపదు.. అన్న ప్రశ్నకు: గరిష్ఠంగా 42 శాతం మంది ఔనన్నారు.

3) ఏ విషయాన్ని చెప్పలేం.. అన్న ప్రశ్నకు: 10 శాతం మంది ఓకే అన్నారు.

అంటే.. మొత్తంగా జన్‌సురాజ్ పార్టీతో మార్పు దిశగా బీహార్‌ను ముందుకు నడిపిస్తామని చెబుతున్న పీకేపై బీహారీలకు పెద్దగా విశ్వాసం కనిపించడం లేదన్న విషయం తాజా ఆన్‌లైన్ సర్వేలతో స్పష్టమవుతోంది. ఇక, ఇదే విషయంపై పీకే స్పందించారు. %--%ప్రజల నాడిని ఇప్పుడే చెప్పలేం. ఎన్నికలకు ఇంకా వారం రోజుల సమయం ఉంది. ఏదైనా జరగొచ్చు. అయితే.. ఒకటి.. మావైపు గాలి వీస్తే.. 150 సీట్లలో విజయం దక్కుతుంది. లేకపోతే.. కనీసం 5-10 సీట్ల మధ్యే పరిమితం అవుతాం. దేనికైనా రెడీఅని పీకే అన్నారు.

# చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే

వాషింగ్టన్,ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొనియాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్' ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయం తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉ న్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉ ండబోదన్నారు. కాని ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.

# రాజకీయ బాణం వెనుక అసలు కథ ఏమిటి?

హైదరాబాద్,తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పెను దుమారం రేగింది. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారాయి. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ, విపత్తు నిర్వహణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటైన 'హైడ్రా' అధికారులు, బీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.

హైడ్రా చర్యల వెనుక రాజకీయ కుట్రనా?

జగ్గారెడ్డి తోపణల ప్రధాన సారాంశం ప్రకారం, కొంతమంది హైడ్రా అధికారులు ఉద్దేశపూర్వకంగా అతిగా వ్యవహరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా కూల్చివేతలు, దాడులు వంటి చర్యలకు పాల్పడుతున్నారు. "ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలనే ఉద్దేశంతో కొంతమంది హైడ్రా అధికారులు అత్యుత్సాహంగా వ్యవహరిస్తున్నారు. వీరి చర్యలు బీఆర్ఎస్‌కు లాభం చేకూర్చేలా ఉన్నాయి," అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా చర్యల వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచే ప్రయత్నం జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. కూల్చివేతలు, దాడులను బీఆర్ఎస్ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తూ, కాంగ్రెస్‌పై ప్రతికూల ప్రచారాన్ని (నెగెటివ్ క్యాంపెయిన్) నడుపుతోందని జగ్గారెడ్డి ఆరోపించారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యం

రాబోయే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలోనే ఈ కుట్ర జరుగుతోందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. "హైడ్రా దాడులను బీఆర్ఎస్ ఎన్నికల ప్రణాళికలో భాగంగా ఉపయోగించుకుంటోంది. ఇప్పటి వరకు హైడ్రా గురించి మాట్లాడని కేటీఆర్ ఇప్పుడు ప్రతిరోజూ దాని పేరు ప్రస్తావించడం వెనుక పెద్ద కారణాలున్నాయి," అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

హైడ్రా చీఫ్ దృష్టికి సారించండి

ఈ వ్యవహారంపై హైడ్రా చీఫ్ రంగనాథ్‌ను ఉద్దేశిస్తూ జగ్గారెడ్డి కీలక డిమాండ్ చేశారు. "కొంతమంది అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు. వీరి వ్యవహారంపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు

ఈ అంశాన్ని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్తానని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. "బీఆర్ఎస్‌కు మద్దతుగా పనిచేస్తున్న అధికారుల కుట్రలకు అడ్డుకట్ట వేయాలి" అని అన్నారు. హైడ్రా చర్యల వల్ల నష్టపోయిన బాధితులను తాను స్వయంగా కలుసుకుని, వారి సమస్యలను తెలుసుకుని సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు.

చర్చనీయాంశంగా మారిన ప్రశ్నలు

జగ్గారెడ్డి చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు తెలంగాణ రాజకీయాలను కొత్త మలుపు తిప్పాయి. హైడ్రా చర్యల వెనుక నిజంగానే బీఆర్ఎస్ అనుకూల కుట్ర ఉందా?లేక ఇది కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత అసంతృప్తికి ప్రతిబింబమా?జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఈ వివాదం ఎలాంటి ప్రభావం చూపుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానం రాబోయే రాజకీయ పరిణామాలు, ముఖ్యంగా హైడ్రా చీఫ్ రంగనాథ్ విచారణ.. సీఎం రేవంత్ రెడ్డి చర్యలపై ఆధారపడి ఉంటుంది. ఈ వివాదం రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడిని పుట్టించడం ఖాయం.

# సామ్రూట్ దెబ్బ..

పాట్నా:బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు మరో వారం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లున్న ఈ రాష్ట్రంలో విజయం దక్కించుకునేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని మహాఘట్ బంధన్ తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తోంది. ఇక, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి కూడా తన వ్యూహాలను తను వేస్తోంది. అయితే.. నిన్న మొన్నటి వరకు మహాఘట్ బంధన్‌లో సీఎం పోస్టు వ్యవహారం వివాదం రేపింది. దీనికి వ్యూహాత్మకంగా కాంగ్రెస్ తెరదించేసింది.కూటమి అధికారంలోకి వస్తే.. ఆర్జేడీ యువ నాయకుడు, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ ముఖ్యమంత్రి అవుతారని తేల్చి చెప్పి.. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఆ వెంటనే ఎన్డీయే కూటమి కూడా అలెర్ట్ అయింది. తాము మరోసారి అధికారంలోకి వస్తే.. ప్రస్తుత ముఖ్యమంత్రి, సుశాసన్ బాబుగా పేరు తెచ్చుకున్న నితీష్‌కుమార్‌కే ముఖ్యమంత్రి పీఠం అప్పగిస్తామని స్వయంగా బీజేపీ అగ్రనాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. దీని ఎన్డీయే కూటమిలో ఉత్సాహం నింపింది.ఇక, రెండు కూటములు ఉత్సాహంగా ప్రచారం చేసుకుంటున్న సమయంలో ఎన్డీయేలో అనూహ్య పరిణామం ఏర్పడింది. కీలకమైన ముజఫర్‌పూర్ నగర్ నియోజకవర్గంలో ప్రచారం చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత.. అమిత్ షా మాట పొరపాటు పెల్లారు. ఎన్డీయే కూటమి అభ్యర్థిగా ఉన్న సామ్రాట్‌ను ఇప్పటికే డిప్యూటీ సీఎంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

# వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం



అమరావతి,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వానికి అర్థమే మారిపోయిందని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కక్షసాధింపు ధోరణిలో ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏ ప్రభుత్వాలు అయినా పనిచేస్తాయి.. మానిఫెస్టోలు అమలు చేయటంతో పాటు వ్యవస్థలకు అనుగుణంగా పనిచేయాలి.. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసింది.. ప్రభుత్వమే నేరస్వభావం కలిగి ప్రత్యర్థి పార్టీల నేతలను టార్గెట్ చేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు లేవు.. ప్రభుత్వం లోని పెద్దలే ఆర్గనైజ్డ్ క్రైమ్ కు పాల్పడుతున్నారు.. శాంతిభద్రతల పరిరక్షణ విషయం డొల్లగా మారిపోయింది.. చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృత రూపంలోకి వెళ్ళిపోయింది.. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో వీరి వికృత చేష్టలు పీక్ స్టేజ్ కు వెళ్లాయి.. అసలు ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుందని చూపించిన వ్యక్తిపై కేసులు పెట్టారు అంటూ మండిపడ్డారు.. నకిలీ మద్యం తయారు చేసి అమ్మే బ్యాచ్ ని పట్టుకున్నారు.. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర తర్వాత కూడా మా నేతలపై నెపాన్ని వేయటం శోచనీయం అన్నారు సజ్జల.. టీడీపీ నేత జయచంద్రారెడ్డి ప్రత్యక్ష ప్రమేయంపై సాక్ష్యాధారాలు ఉన్నాయి.. టీడీపీ వాళ్ల పాత్ర క్లియర్ గా కనిపిస్తున్నా తిరిగి వైసీపీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాపై అనేక ఆధార రహిత ఆరోపణలు చేశారు.. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టారు.. లడ్డూ కల్తీ అంటూ దాన్ని వివాదం చేశారు.. టీడీపీ గ్రూపుల్లో గొడవలతో జంట హత్యలు జరిగినా మా పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసులు పెట్టారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. సోషల్ మీడియా కేసులో గంజాయి పెట్టి అక్రమ అరెస్టులు చేయటంతో హైకోర్టు కూడా ముట్టికాయలు వేసిందన్నారు సజ్జల.. తుని మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి పాల్పడ్డ ఘటనలో నిందితుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు అన్నారు.. ఆ కేసుతో సంబంధం లేకపోయినా వైసీపీ కార్యకర్తలను స్టేషన్ కి పిలిచి ఇబ్బందులు పెడుతున్నారు.. తప్పు జరిగిన చోట యాక్షన్ తీసుకోకుండా సంబంధం లేని చోట మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.. నకిలీ మద్యం తయారు చేసింది టీడీపీ నేతలు అని అన్నీ ఆధారాలు ఉన్నాయి.. అయినా అసంబద్ధంగా జోగి రమేష్ ను అరెస్ట్ చేశారు.. కేసు కోర్టుల్లో నిలిచినా.. లేకపోయినా కొన్నాళ్లు వైసీపీ వాళ్లను జైళ్లలో పెట్టొచ్చని ఆరాట పడుతున్నారు. జయచంద్రారెడ్డి గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేశారని అందరికీ తెలుసు.. ఆయన మనుషులే నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపి వాళ్ల షాపుల్లోనే అమ్మకాలు జరిగాయని ఆధారాలు ఉన్నాయి.. జయచంద్రారెడ్డి, జనార్ధన్ ఇద్దరికీ ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయి.. ఎలక్షన్ అఫిడవిట్ లో కూడా జయచంద్రారెడ్డి తనకు ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయని స్పష్టంగా ఇచ్చారని తెలిపారు.. రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా ఉందని చంద్రబాబు ఒప్పుకున్నారు.. కట్టుదిట్టం చేస్తామని చెప్పారే కానీ పట్టించుకోలేదన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మద్యం షాపులు పొందిన టీడీపీ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుంది.. జోగి రమేష్ అరెస్ట్ వ్యవహారం అసలు నియంతల పాలనలో కూడా ఉండదు అన్నారు. రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలనలో వ్యవస్థలు నీరుగారిపోతున్నాయి.. తమ స్వప్రయోజనాల కోసం ప్రత్యర్థుల గొంతుక వినిపించకూడదు అని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.. గతంలో లేని విధంగా లోకేష్ నేతృత్వంలో విధ్వంసపాలన జరుగుతుంది.. కేవలం వాంగ్మూలాల ఆధారంగా తమకు ఇష్టం వచ్చినవారిని ఇష్టం వచ్చినన్ని రోజులు జైళ్లో ఉంచుతున్నారు.. ఒక్కొక్క ఇష్యూను డైవర్ట్ చేయటానికి ఒక్కొక్క వైసీపీ నేతను టా÷–గ్గ్÷ట్ చేసి అరెస్టులు చేశారు.. ఎవరి మీద కోపం ఉంటే వాళ్ల అరెస్టులు కొనసాగుతున్నాయి.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది.. జోగి రమేష్ ఇంట్లో పెన్ డ్రైవ్ లు, హార్డ్ డిస్క్ లు దొరికాయని చెప్తున్నారు.. చట్టాన్ని పూర్తిగా మిస్ యూజ్ చేస్తున్నారు.. నేరం చేయకున్నా శిక్షకు గురవుతున్నారు.. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో నకిలీ మద్యం నడుస్తూనే ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# ఓరుగల్లుపై ప్రకృతి కన్నెర్ర వెనుక ఎవరి పాపం ఎంత!

వరంగల్ : వరద ముంపుకు వరంగల్ నగరం కేరాఫ్‌గా మారిపోయింది. ఏటా మూడు పర్యాయాలు నిండా ముంచుతున్న వరదలతో నగర ప్రజల జీవనం తలకిందులవుతోంది. చెమటోడ్చి సమకూర్చుకున్న సకల వస్తువులు అకాల వర్షాలకు, అంచనాలేని వరదలకు సమర్పిస్తూ కన్నీటిపర్యంతమవుతున్నారు. పాలకులు మారి, పార్టీలు మారి, ప్రభుత్వాలు మారి, ప్రజాప్రతినిధులు మారినా అతలాకుతలమవుతోన్న బతుకులకు ఓ దారి చూపెట్టలేకపోతున్నారు. వరదముంపునకు గురైన సందర్భంలో ప్రజాప్రతినిధుల ఏరియల్ వ్యూలు, పరామర్శలు, అధికారుల పర్యటనలు, హడావుడి, హంగామా ఆ మూడు రోజులు ఎక్కడలేని ప్రేమను ఒలకబోస్తున్నారు. ఆ తర్వాత అంతా గప్ చిప్ అన్నట్లుగా మారిపోతోంది. ఈ సంవత్సరం ఇప్పటికే మూడు పర్యాయాలు వరంగల్ నగరం నిలువెత్తు వరద ముంపునకు గురైంది. నిన్నటికి నిన్న గురువారం విరుచుకుపడిన మొంథా తుఫాన్ సృష్టించిన కల్లోలం నుంచి ఇంకా నగరం తేరుకోలేదు. పేద, మధ్య తరగతి వర్గాలు వరదకు సమస్తం సమర్పించుకుని కట్టుబట్టలతో మిగిలిపోయారు. ఈ ఒక్కసారితో పోతుందా? అంటే లేదనేది తేలిపోయింది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాటి పర్యటనలో స్పష్టం చేశారు. ఆకస్మిక వరదలు, అంచనాకు మించిన వర్షాలు, క్లౌడ్ బరస్ట్‌లు రానున్న రోజుల్లో సాధారణంగా మారుతాయని, దీనికి తగిన విధంగా మన ప్రణాళికలు లేకుంటే పరిష్కారం లభించదని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలో వరంగల్ నగరం ఇప్పుడు ఎదుర్కొంటున్న ఈ దుస్థితికి కారణాలేంటనే చర్చ ఇప్పుడు తీవ్రంగా సాగుతోంది.

ప్రతీ ఏటా వరద ముంపు కామన్

ప్రతియేటా వర్షాకాలం వచ్చిందంటే 'ది గ్రేటర్ వరంగల్ నగరం' వరదముంపునబారిన పడుతోంది. రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలు కోటలు దాటుతున్నాయి. ఆచరణాత్మక అభివృద్ధి మాత్రం అంగుళం కదలడంలేదు. దీంతో ప్రతీ సంవత్సరం వర్షకాలం వచ్చిందంటే లోతట్టు ప్రాంతాలవాసులు, గుడిసెవాసులు, స్లమ్ లలో నివసించే వారూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇక భారీ, అతిభారీ వర్షాలు కురిసిన సందర్భంలో నగరం పూర్తిగా జలదిగ్బంధానికి గురవుతోంది. అభివృద్ధికి ప్రతీకగా అభివర్ణించే కాలనీలకు సైతం వరద ముంపు తప్పడంలేదు. ప్రతీ సంవత్సరం వేలాది ఇండ్లు నీటమునుగుతున్నాయి. నగర జనం ఆస్త నష్టం చవిచూస్తున్నారు. అయినప్పటికీ నగర జీవనంలో మార్పులేదు. వరంగల్ నగర ప్రజలకు వర్షాల నుంచి రక్షణ ఉందా? అనే ప్రశ్నలు ఉ త్పన్నమవుతున్నాయి. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులు సైతం జలమయమై ఆవే వాహనాలు రోడ్లపై తేలుతున్నాయి. ప్రధాన రోడ్లపైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బోట్లు తిప్పే దృశ్యాలను వరంగల్ వాసులు అనుభవించారు.

రాష్ట్రమొచ్చినా రాత మారలేదు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనైనా దశ దిశ మారుతుందని ఆశించినప్పటికీ పరిస్థితిలో పెద్దగా మార్పులేదు. వరంగల్ నగరాన్ని డల్లాస్ చేస్తామంటూ ప్రకటించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేళ్ళకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ డల్లాస్ సంగతేమోగానీ, కనీస డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయలేదనే ఆగ్రహం నగరవాసుల్లో ఉంది. బీఆర్ఎస్ పాలనలో నగరం నిండా మునిగితే అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ హెలికాప్టర్ పర్యటనలు చేసి నగర రక్షణకు తక్షణ చర్యలన్నప్పటికీ ఆ తర్వాత పట్టించుకున్న పాపాన పోలేదు. ఆఖరికి అధికారం కోల్పోయారు. వర్షాలు కురిసినపుడు చెబుతున్న మాటలకు తర్వాత ఎలాంటి ప్రణాళిక లేక పోవడంతో పరిస్థితిల్లో మార్పు కనిపించడంలేదు.

పెరుగుతున్న నగరం పేరుకుపోయిన సమస్యలు

రెండవ రాజధానిగా చెప్పుకొనే వరంగల్.. అభివృద్ధిలో పురోగతి సాధించడంలేదు. గ్రేటర్ వరంగల్ సిటీ దాదాపు 407 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. పాత మున్సిపల్ ప్రాంతానికి 42 గ్రామాల విలీనంతో గ్రేటర్ వరంగల్‌గా రూపాంతరం చెందింది. వరంగల్ సిటీలో దాదాపు 2.25 లక్షల ఇండ్లుండగా ఇందులో సుమారు 11 లక్షల జనాభా వరకు నివసిస్తోంది. దీనికి తోడు నిత్యం నగరానికి వచ్చిపోయే వారి సంఖ్య వేలల్లో ఉంటోంది. గ్రేటర్ వరంగల్లో చిన్నా,పెద్దా కలిసి 1,450 వరకు కాలనీలు ఉన్నాయి. ఇందులో 183 స్లమ్ ఏరియాలున్నట్లు అధికారులు చెబుతున్నారు. వరంగల్ నగరం రోజురోజుకు జెట్ స్పీడ్‌తో విస్తరిస్తోంది. విద్యా, వైద్య, ఉపాధి అవకాశాల నేపథ్యంలో గ్రామాలనుంచి వలసలు పెరగడంతో కూడా నగర జనాభా పెరుగుదలకు కారణమవుతున్నది.




డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థం

వరంగల్ నగరంలో 53.3 కిలోమీటర్ల ప్రధాన డ్రైనేజీలు, 1,433.02 కిలోమీటర్ల మేర సాధారణ డ్రైన్లు, 51 కిలోమీటర్ల వరకు మీటర్ వెడల్పు బాక్సు డ్రైన్లు ఉ న్నాయి. మొత్తం 882.21 కిలోమీటర్ల వరకు పక్కా డ్రైన్లు, 344.27 కిలోమీటర్ల మేర కచ్చా డ్రైన్లు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇంత డ్రైనేజీ వ్యవస్థ ఉ ందని చెబుతున్నప్పటికీ నగరంలో సగానికి పైగా కాలనీలూ, ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఉన్న డ్రైనేజీ వ్యవస్థ కూడా యేండ్ల క్రితం నిర్మించినవి కావడం గమనార్హం. అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితికి పొంతలేకపోవడంతో కాలం చెల్లిన డ్రైనేజీలు ఇరుకుగా మారాయి. చిన్న వర్షం కురిసినా.. పొంగిపొర్లుతున్నాయి. కాలనీలను వరదతో ముంచెత్తుతున్నాయి. వర్షం నీరు, మురుగు నీరు కలిసి జనాన్ని చుట్టుముడుతున్నాయి. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా కాలనీల్లోకి, ఇళ్ళల్లోకి నీరు చేరి వస్తువులను, ఆహార పదార్థాలను నాశనం చేస్తున్నాయి. ప్రతీ యేటా ఇదో తంతుగా మారింది. కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరానికి వర్షాకాలం వస్తే కనీస రక్షణలేకుండా పోతోంది.

జల దిగ్బంధానికి పలు కారణాలు

కర్ణుని చావుకు అనేక కారణాలున్నట్లు వరంగల్ నగరం జలదిగ్బంధంలో చిక్కుకోవడానికి అనేక కారణాలున్నాయి. పెరుగుతున్న నగర విస్తీర్ణం, ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న కాలనీలు, ప్రణాళిక లేకుండా సాగుతున్న అభివృద్ధి, పెరిగిన జనాభా వినియోగిస్తున్న నీటికి తగిన విధంగా డ్రైనేజీల నిర్మాణం చేపట్టకపోవడం, నగరమంతా నాలాలు ఆక్రమణకు గురికావడం, వర్షం నీరు, మురుగు నీటి పారుదలపై ప్రత్యేక ప్రణాళిక లేక పోవడంతో వరద ముంపు సమస్య తీవ్రమవుతోంది. ఒక గల్లీలోనే నిర్మించిన డ్రైనేజీల మధ్య సమన్వయం లేక పోవడంతో మురుగు నీటిపారుదల వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారుతోంది. కురిసేవర్షానికి తగిన విధంగా నీటిపారుదల వ్యవస్థ, వర్షపునీటినిల్వ రిజర్వాయర్లు లేక పోవడం వరదను బ్యాలెన్సు చేసే చెరువులు, కుంటలు పూర్తిగా కబ్జాలపాలై నామారూపాలు లేకుండా పోవడం ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఇక కురిసే వర్షం నీటిని ఒడిసిపట్టుకునే కార్యాచరణ కరువైందంటున్నారు. దీంతో సగటు వర్షపాతంతో పాటు ఆకస్మికంగా భారీ వర్షాలుకురిస్తే నీరంతా రోడ్లకెక్కుతున్నాయి. వీటన్నింటికీ తోడు కిందా, పైన కాంక్రీట్‌గా మారడంతో భూమిలోకి నీరు ఇంకిపోయే పరిస్థితి కరువైంది. ఫలితమే ఈ విధ్వంసం.

కుండపోతకు కారణాలేంటి?

వరంగల్ నగరంపై కుంభ వృష్టి కురవడానికి కారణాలేంటనే శోధన జరుగాల్సి ఉంది. భీమదేవర పల్లిలో 41 సెంటీమీటర్ల వర్షం పాతం, వరంగల్, ఖిలా వరంగల్, సంగెం, మామునూరు తదితర ప్రాంతాల్లో 33 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడం గమనార్హం. మొంథా తుపాన్ ప్రభావమే కాకుండా గతంలోనూ వరంగల్ నగరంపై క్లౌడ్ బరస్ట్ జరిగింది. గత ఏడాది కొండాయి, మోరంచ పల్లిలో జరిగిన విపత్తు తెలిసిందే. మేడారం అడవుల్లో దాదాపు లక్ష వృక్షాలు నేలపాలైన సంఘటన, మధ్యలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్న సంఘటనలు దేనికి సూచికలో శాస్త్రీయ పరిశోధన జరుగాల్సి ఉంది. చెట్టు, పుట్ట, గుట్టలు మాయం, వాగుల్లో, నదుల్లో ఇసుక మాయం, భూగర్భంలో బొగ్గు తదితర ఖనిజాల తవ్వకాలు, గోదావరి పై భారీ నీటి నిల్వలతో బ్యారేజీల నిర్మాణం తదితర అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవాల్సి ఉందంటున్నారు నిపుణులు.

గొలుసుకట్టు చెరువులు గోవిందా!

వరంగల్ నగరంతో పాటు చుట్టుపక్కల కాకతీయులు ఎంతో దూర దృష్టితో నిర్మించిన గొలుసుకట్టు చెరువులు కబ్జాదారులకు కాసుల వర్షం కురిపించాయనే ఆరోపణలు ఉన్నాయి. పదుల సంఖ్యలో చెరువులు, కుంటలు ఇప్పుడు జనావాసా లుగా మారిపోయాయి.

# తప్పుడు స్టేట్‌మెంట్లు తీసుకుని జోగి అరెస్ట్

అమరావతి,వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ప్రతాపరెడ్డిని సెప్టెంబరు 24వ తేదీన పోలీసులు అరెస్టు చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ జైలులోనే ఉన్నారు.. చంద్రబాబుపై ఇన్ స్టాలో పొలిటికల్ కామెంట్ పెట్టిన వ్యక్తికి ప్రతాపరెడ్డికి సంబంధం ఉందని అరెస్టు చేశారు.. చంద్రబాబు రైతులను బెదిరిస్తున్నారని ఇన్ స్టాలో ఎవరో పెట్టారు.. 41 రోజులుగా జైలులో ఉంచారు.. సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికి రెండు సార్లు పోలీసులు ప్రతాపరెడ్డిని కస్టడీలోకి తీసుకుని విచారించారు.. అమ్మాయిల నగ్న వీడియోలతో డబ్బులు సంపాదిస్తున్నట్లు, వైసీపీ నుంచి డబ్బులు వస్తున్నాయని ఒప్పుకోవాలని పోలీసులు ఒత్తిడి చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇక, అడ్వకేట్ ఉ ండడం వల్ల అది సాధ్యపడలేదని మాజీ మంత్రి అంబటి తెలిపారు. జోగి రమేష్ ను కూడా ఇలాగే తప్పుడు స్టేట్మెంట్లు తీసుకుని అరెస్టు చేశారు.. చిన్న చిన్న కేసులు పెట్టి వేధిస్తున్నారు.. తుఫాన్ వల్ల పంట దెబ్బతిందని చెబితే నష్టపరిహారం ఇవ్వమని బెదిరిస్తున్నారు.. మా వద్ద ఆధారాలు ఉన్నాయి.. తప్పుడు విచారణలను పోలీసులు మానుకోవాలి.. జోగి రమేష్ పై చంద్రబాబు, లోకేష్ కు కక్ష ఉంది.. ఏదో ఒక కేసు పెట్టి అరెస్టు చేయించాలని ప్రయత్నించారు.. దోషులు కానీ వారిని దోషులుగా చిత్రీకరించేందుకు తప్పుడు స్టేట్మెంట్లు తీసుకునే ప్రయత్నం దుర్మార్గం.. పోలీసులే దౌర్జన్యం చేసి తప్పుడు స్టేట్మెంట్లపై సంతకాలు తీసుకోవాలని చూస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు.

# ఈ డేటా చూస్తే పరేషాన్

హైదరాబాద్,బస్సు ఎక్కాలంటే భయంగా ఉంది. బస్సు క్షేమంగా గమ్యం చేరుస్తుంది అన్న నమ్మకం అయితే లేదు, అది ప్రభుత్వ బస్సు అయినా లేక ప్రైవేట్ బస్సు అయినా సేఫ్ అన్న మాట లేదా అంటే జనాలు మాత్రం భయానికే లోను అవుతున్నారు. అసలు ఈ బస్సులకు ఏమైంది అన్న చర్చ వస్తోంది. బస్సులు ఎవరైనా ఎక్కేది తమ ప్రాంతాలకు చేరుకోవాలని. కానీ టికెట్ పట్టుకుని ఏకంగా పరలోకాలను చేరడం కోసం కాదు కదా అంటున్నారు. అంతే కాదు దారుణమైన మరణాన్ని పొందుతూ ఎక్కడో కానని చోట చావుని కొని తెచ్చుకుంటున్న వారిని చూస్తే బస్సు అంటే బాబోయ్ అనాల్సి వస్తోంది.

వారం పది రోజుల్లో :

ఒక్కసారి చూస్తే దేశంలో గడచిన వారం పది రోజులలో బస్సు ప్రమాదాల వల్ల అరవై నుంచి డెబ్బై మంది దాకా చనిపోయారు అంటే ఈ బస్సులు యమ శకటాలుగా మారిపోతున్నాయా అని అంతా అంటున్న నేపథ్యం ఉంది. తాజాగా తెలంగాణా రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని మీర్జాగూడ వద్ద సోమవారం తెల్లవారు జామున జరిగినబస్సు ప్రమాదం ఘోరంగా ఉంది. ఇది ఏకంగా జాతీయ స్థాయిలో మీడియాను బలంగా తాకింది. అతి పెద్ద చర్చకు తెర తీసింది. ఈ బస్సు ప్రమాదంలో ఏకంగా 21 మంది దాకా మరణించారు అన్నది తాజా వార్తలు. మరణాల సంఖ్య ఇంకా పెరుగుతాయని అంటున్నారు. ఈ బస్సుని ఎదురుగా వస్తున్న కంకర రాయిని తీసుకుని వెళ్ళే టిప్పర్ బలంగా ఢీ కొనడంతోనే భారీ ప్రమాదం చోటు చేసుకుంది అని అంటున్నారు. ఈ ప్రమాదం విజువల్స్ చూస్తే ఎంత ఘోరం జరిగింది అన్నది అర్థం అవుతోంది. వేగమే ఈ ప్రమాదానికి కారణం అంటున్నారు.

నిన్నటికి నిన్న :

ఇక నిన్నటికి నిన్న రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలోని మథోడా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగిన భారీ రోడ్డు ప్రమాదంలో 15 మందికి పైగా మరణించారు. యాత్రికులను తీసుకెళ్తున్న బస్సు రోడ్డుపై ఆగి ఉన్న ట్రయిలర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది, ఈ ప్రమాదంలో అనేక మంది అక్కడికక్కడే మరణించారు. ఇక ముగ్గురు నుండి నలుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కూడా కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ బస్సు జోధ్‌పూర్ నుండి భక్తులను తీసుకెళ్తున్న బస్సు బికనీర్‌లోని కొలాయత్‌ను సందర్శించి తిరిగి వస్తుండగా మథోడా సమీపంలో ప్రమాదం జరిగింది.

కర్నూల్ వద్ద బస్సు దగ్దం :

కొద్ది రోజుల క్రితమే ఒక ప్రైవేట్ బస్సు కర్నూల్ జాతీయ రహదారి వద్ద ఘోరంగా ప్రమాదానికి గురి అయి మంటలలో చిక్కుకుని 19 మంది మరణించారు. ఆ ప్రమాదానికి కారకుడు అయిన బైకర్ మృతితో కలుపుకుంటే నంబర్ 20. ఇలా ఊసుకుంటే దేశంలో వరసగా జరుగుతున్న బస్సు ప్రమాదాల వల్ల ఇటీవల కాలంలో మరణాలు అరవై నుంచి డెబ్బై దాకా ఉన్నాయి.

రోడ్లు సేఫ్టీయేనా :

ఇక ఈ మధ్యనే కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కనీ ఒక మాట అన్నారు. రహదారులు బాగులేవు అంటే తనని ఎవరూ తిట్టుకోవద్దని బాధ్యుల మీద కూడా ఫోకస్ పెట్టాలని అన్నారు. క్యూ ఆర్ కోడ్ తో ఇంజనీర్లు, రోడ్డు వేసిన వారు, కాంట్రాక్టర్లు వివరాలు అన్నీ పెడతామని దానితో ప్రజలలో చైతన్యం వస్తే ఆటోమేటిక్ రహదారుల పరిస్థితి బాగుంటుంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే రోడ్డు ప్రమాదాలకు రహదారులు బాగు లేకపోవడమే కారణం కాదు, విపరీతమైన వేగం కూడా అంటున్నారు. వారిని అదుపు చేసే వారు కానీ వ్యవస్థలు కానీ అందుబాటులో లేకపోవడం వల్లనే భయం అన్నది లేకుండా పోతోంది. రంగారెడ్డి జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్ ది తప్పు అని అంటున్నారు. ఎవరిది తప్పు అయినా రోడ్డు మీదకు బస్సు వస్తోంది అంటే ప్రమాదం కూడా పొంచి ఉంటే మాత్రం ఎక్కేందుకు జనాలు విపరీతంగా భయపడుతున్నారు.

# జోగి బ్రదర్స్ నెల్లూరు జైలుకు తరలింపు

అమరావతి, కల్తీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన బ్రదర్ రామును నెల్లూరు సెంట్రల్ జైలుకు పోలీసులు సోమవారం తరలించారు. తెల్లవారుజామున న్యాయాధికారి రిమాండ్ విధించిన అనంతరం జోగి రమేశ్ ఆయన సోదరుడు రామును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. అయితే, కోర్టు ఆదేశాల మేరకు జోగి సోదరులని మధ్యాహ్నం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో జోగి బ్రదర్స్‌ను పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు తామే నకిలీ మద్యం వ్యవహారాన్ని వెలికి తీయించామని.. మేం లేకపోతే కూటమి ప్రభుత్వం నీరుగార్చేది అంటూ ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం యూనిట్, సీసాలను స్వాధీనం చేసుకున్న సమయంలో మాజీ మంత్రి జోగి రమేశ్ అక్కడకు వచ్చి నానా యాగీ చేశారు. చివరకు ఆయన పాత్ర బయట పడడంతో ఆదివారం అరెస్టయ్యారు. గత నెల 6న ఇబ్రహీంపట్నంలోని జనార్దన్‌రావుకు చెందిన పాత ఏఎన్ఆర్ బార్‌లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేసి నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు చేశారు. ఆ సమయంలో జోగి.. తన అనుచరులను వెంటబెట్టుకుని అక్కడకు వచ్చారు. నానా హడావుడి చేశారు. నకిలీ మద్యం డంపు వెలుగులోకి వచ్చేందుకు తామే కారణమని చెప్పుకొచ్చారు. ఈ వ్యవహారంలో తనకున్న లింకులను దాచి పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించారు. పెద్దఎత్తున ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. నారా వారి సారా అంటూ చలోక్తులు విసిరారు. ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేయిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు లొంగుబాటుతో జోగి రమేశ్ వ్యవహారమంతా బయటకు వచ్చింది.

# డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాలి: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హెూంశాఖ, సీబీఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది.డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది.సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హెూంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళ్లు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

# కాశీబుగ్గ ఘటనలో బాధ్యులు ఎవరు



శ్రీకాకుళం,శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకు లపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధికారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ. 20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి? 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు?' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేకసార్లు విశేషంగా ప్రస్తావించారు. దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడింది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్తనాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్థంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజాద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

# బీఆర్ఎస్ హైడ్రా పాలిటిక్స్ ...కొంపముంచేనా?

హైదరాబాద్,హైడ్రాతో జూబ్లీహిల్స్ ఎన్నికలను గట్టెక్కాలని బీఆర్ఎస్ పార్టీ గట్టి ప్రయత్నాలను చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే హైడ్రా వస్తుందని మీ ఇళ్లను కూల్చివేస్తుందన ఓటర్లను భయపెట్టేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా పెద్ద ఎత్తున హైడ్రా బాధితుల పేరుతో కొంతమందిని తీసుకు వచ్చి వారి బాధల్ని వినిపించారు. అందులో చిన్న పిల్లలు, వికలాగంలు,మహిళలు ,అనాధలు ఇలాంటి సమీకరణాల్ని చూసుకున్నారు. ఆ వీడియోలు వీలైనంతగా జూబ్లీహిల్స్ ప్రజలకు పంపుతారు. అంత వరకూ బాగానే ఉంది కానీ జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ ఓస్తే హైడ్రా మాత్రం రాకుండా ఉంటుందా అన్న డౌట్ ప్రజలకు వస్తే సమాధానం చెప్పడానికి బీఆర్ఎస్ నేతల వద్ద సమాధానం లేదు. కానీ కాంగ్రెస్ అభ్యర్థి వద్ద ఉంది.

ఓడితేనే హైడ్రా వస్తుంది.. గెలిస్తే రాదు !

జరుగుతోంది జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నిక మాత్రమే. ఆ ఉపఎన్నిక సీటు కాంగ్రెస్ పార్టీ బలంపై ఎలాంటి ప్రభావం చూపదు. గెలిస్తే ఓ సీటు పెరుగుతుంది. కానీ ఓడిపోతే తగ్గదు. ఎందుకంటే అది బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు. ఈ ఎన్నికల వల్ల ప్రభుత్వంపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఎలాంటి ప్రభావం ఉండదు. అందువల్ల బీఆర్ఎస్ పార్టీని గెలిపించినా హైడ్రా చేయాలనుకుంటే తమ పనులు చేసేస్తుంది. బీఆర్ఎస్ తరపున గెలిచే ఎమ్మెల్యే కూడా ఆపలేరు. తాము ఆపగలుగుతామని కూడా బీఆర్ఎస్ చెప్పడం లేదు. అక్కడే అసలు పాయింట్ ఉంది. కేవలం భయపెట్టి ఓట్లు పొందాలనుకుంటున్నారు. అంతకు మించిన ఆలోచన ప్రజలు చేస్తారని అనుకోవడం లేదు.

కాంగ్రెస్ ను ఓడించడం రెచ్చగొట్టడమే అని ఓటర్లు అనుకుంటే అంతా రివర్స్

ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రెచ్చగొడితే రేపు తమ ఇళ్ల మీదకు హైడ్రాను తీసుకు వస్తే ఎవరు అండగా ఉంటారన్న ప్రశ్న బీఆర్ఎస్ ప్రచారం వల్ల ప్రజలకు వస్తుంది. అప్పుడు వారికి కనిపించే సమాధానం కాంగ్రెస్ ను ఓడించడం ఎందుకు.. ఓ ఓటు వేస్తే పోలా అని. ఒక వేళ ఓటు వేసిన తర్వాత కూడా హైడ్రా వస్తే వారికి నవీన్ యాదవ్ ఉంటారు. నవీన్ యాదవ్ లోకల్ లీడర్. రాత్రికి రాత్రి వచ్చిన నేత కాదు. అక్కడ ప్రతి బస్తీలోనూ.. ఆయనకు అనుచరగణం..బలం ఉంటుంది. కాబట్టి ఆయన కాపాడుతారనే నమ్మకం ఉంటుంది.

బీఆర్ఎస్ ప్రచారాన్ని కాంగ్రెస్ వాడుకుంటుందా?



నిజానికి జూబ్లీహిల్స్ లో హైడ్రాకు పని ఉండదు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే.. చెరువును కబ్జా చేస్తే మాత్రం హైడ్రా వెళ్తుంది. జూబ్లీహిల్స్ మొత్తం కిక్కిరిసిపోయిన జనవాసాల కాలనీలే ఉంటాయి. ఏదైనా సమస్య ఉంటే గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వస్తుంది కానీ.. హైడ్రా వరకూ వెళ్లలేదు. కానీ బీఆర్ఎస్ లోతుగా ఆలోచించలేక.. పూర్తిగా హైడ్రాను ఆయుధంగా చేసుకుంటుంది. ప్రజలు తమ జోలికి హైడ్రా రాకుండా ఉండాలంటే..కాంగ్రెస్‌కు ఓటేయడం బెటర్ అనుకుంటే మొత్తం రివర్స్ అయిపోయినట్లే. అయితే కాంగ్రెస్ ఎలా వాడుకుంటుది అన్నదానిపైనే ఈ అంశం ఆధారపడి ఉంటుంది.హైడ్రా కూల్చివేతలపై బాధితులతో కలిసి తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతు... ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక పెట్టలేదు.. ఒక్క కొత్త కట్టడం లేదు. రేవంత్‌రెడ్డి చేసింది ఏంటి అంటే.. కూలగొట్టడమే' కేటీఆర్ మండిపడ్డారు. మరో 500 రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి రానుందని, అప్పుడు బాధితులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు.'హైడ్రా అరాచకాలు: పెద్దలకు న్యాయం, పేదలకు అన్యాయం'పేరుతో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి పాలనలో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం లభిస్తోందని ప్రశ్నించారు. ఒవైసీ స్కూళ్లు కూడా కూల్చివేసిన ప్రభుత్వం, గర్భిణులను పక్కకు తోసేసి, మూడేళ్ల చిన్నారులు భోజనం లేకుండా ఏడ్చేలా చేసిందని మండిపడ్డారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక : కుక్కర్-లిక్కర్.. ఇప్పుడిదే ట్రెండ్



హైదరాబాద్,జూబ్లీహిల్స్ ఉపఎన్నికల బరిలో రాజకీయ వేడి రోజురోజుకు కొత్త మలుపులు తిరుగుతోంది. అభ్యర్థులు ఓటర్ల మనసులు గెలుచుకోవడానికి వినూత్న, వివాదాస్పద పద్ధతులను అవలంబిస్తున్నారనే వార్తలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈసారి మామూలు ప్రచారానికి భిన్నంగా... ఓటు కోసం కుక్కర్‌ల నుంచి లిక్కర్ సీసాల వరకు పంపిణీ చేసేందుకు భారీ ప్లాన్ సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

వేల సంఖ్యలో 'గిఫ్ట్'ల కొనుగోలు

ఓటర్లను ఆకర్షించేందుకు ప్రధానంగా గృహెూపకరణాలను పెద్దఎత్తున కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సుమారు 50,000 పైగా వస్తువులు హైదరాబాద్‌లోని ప్రముఖ స్టోర్ల నుంచి తరలించినట్లు సమాచారం. మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు జాబితాలో కుక్కర్లు, మిక్సీలు, గోడ గడియారాలు ప్రధానంగా ఉన్నాయి. ఈ 'కిచెన్ గిఫ్ట్'లు ఓటర్లను ఎంతవరకు ప్రభావితం చేస్తాయన్నది ఇప్పుడు చర్చనీయాంశం. పిల్లల ఓటు కూడా తమవైపే వచ్చేలా వ్యూహం పన్నుతూ... స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్స్‌లు వంటి వాటిని కూడా పెద్ద మొత్తంలో సిద్ధం చేశారు.మహిళలకు గృహెూపకరణాలు ఇస్తే, పురుష ఓటర్లను మెప్పించేందుకు డబ్బు, మద్యం సీసాలు, బిర్యానీ ప్యాకెట్లతో ఏర్పాట్లు జరుగుతున్నాయట.

ఓటు దినానికి ముందే పంపిణీ

కొనుగోలు చేసిన ఈ వస్తువులన్నింటినీ స్థానిక నాయకుల గోదాములలో నిల్వ చేసి, పోలింగ్ తేదీకి ఒకటి లేదా రెండు రోజుల ముందు విభాగాల వారీగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారం చూస్తుంటే, ఒక్క కుటుంబం మొత్తం ఓటు తమవైపే పడేలా అభ్యర్థులు వ్యూహాన్ని అమలు చేస్తున్నారని స్పష్టమవుతోంది.

ప్రజాదరణ VS "ఓటు కోసం ఏది చేయడానికైనా సిద్ధం"

ప్రజాదరణ, తమ ఇమేజ్‌పై నమ్మకం ఉందని పార్టీలు బహిరంగంగా ప్రకటిస్తున్నప్పటికీ... తెరవెనుక మాత్రం "ఓటు కోసం ఏది చేయడానికైనా సిద్ధం" అనే సూత్రం ప్రకారం నడుస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు.ఇప్పుడు అందరి దృష్టి ఒక్కటే ఈ "కుక్కర్‌లు, లిక్కర్‌లు" నిజంగా ఓటర్లను ప్రభావితం చేస్తాయా? లేక ఈ ఎన్నికల్లో "ప్రతి కుక్కర్ ఓటు మరిగించదు" అన్న ప్రజల తీర్పు నిజమవుతుందా? ఓటర్లు ఉచితాలకు లొంగుతారా లేక ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెడతారా? అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

# భారత్ లో పోర్నోగ్రఫీ బ్యాన్ చేయాలని పిటిషన్.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,భారత్ లో పోర్నోగ్రఫీ బ్యాన్ చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మైనర్లు పోర్నోగ్రఫీ యాక్సెస్ చేయడాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఒక జాతీయ విధానాన్ని రూపొందించేలా ఆదేశించాలని పిటిషనర్ కోర్టును కోరారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో అశ్లీల కంటెంట్‌ను వీక్షించడాన్ని పరిమితం చేయాలని పిటిషనర్ కోరారు. డిజిటలైజేషన్ తర్వాత, ప్రతి ఒక్కరూ డిజిటల్‌గా కనెక్ట్ అవుతారని, ప్రతిదీ ఒక్క క్లిక్ లో లభిస్తుందన్నారు.

కోవిడ్ సమయంలో

కోవిడ్ సమయంలో పిల్లలు పాఠశాల విద్య కోసం డిజిటల్ పరికరాలను ఉపయోగించాల్సి వచ్చిందని గుర్తించారు. అయితే అటువంటి సమయాల్లో అశ్లీల కంటెంట్‌ను నిరోధించడానికి లేదా పర్యవేక్షించడానికి సమర్థవంతమైన వ్యవస్థలు లేవని పిటిషనర్ వాదించారు. భారత్ లో బిలియన్ల అశ్లీల వెబ్‌సైట్‌లు అందుబాటులో ఉన్నాయని పిటిషనర్ పేర్కొన్నారు. అశ్లీల వెబ్ సైట్ లను నియంత్రించడానికి సమర్థవంతమైన చట్టం అవసరం అన్నారు. ముఖ్యంగా 13-18 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతపై అశ్లీలత ప్రభావం చూపకుండా అదుపు చేయాల్సి ఉందని పిటిషన్ లో పేర్కొన్నారు.

20 కోట్లకు పైగా అశ్లీల క్లిప్ లు

భారత్ లో 20 కోట్లకు పైగా అశ్లీల క్లిప్‌లు, మైనర్ల లైంగిక విషయాలు ఆన్‌లైన్లో అందుబాటులో ఉన్నాయని పిటిషనర్ తన పిటిషన్ లో తెలిపారు. అటువంటి కంటెంట్ యాక్సెస్‌ను నిరోధించడానికి సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్ 69%రూ% కింద కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయని కోర్టుకు తెలియజేశారు. తల్లిదండ్రులు ట్రాకింగ్ సాఫ్ట్‌వేర్ ఉపయోగించి పిల్లలు ఆన్‌లైన్‌లో ఏమి చూస్తారో పర్యవేక్షించవచ్చని, పరిమితం చేయవచ్చని గతంలో కోర్టులు తెలిపాయన్నారు. ఈ పిటిషన్ పై ముందు విచారణకు నిరాకరించినా, పిటిషనర్ వాదనల్లో తీవ్రతను అంగీకరించి సుప్రీంకోర్టు విచారణను అంగీకరించింది.

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఈ పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కొన్ని నెలల క్రితం నేపాల్? ప్రభుత్వం అనేక సోషల్? మీడియా సైట్లను నిషేధించింది. అనంతరం ఆ ప్రభుత్వంలో అవినీతి పేరుకుపోయిందని, ప్రభుత్వాన్ని కూలదోసేందుకు నేపాల్ జెన్-జెడ్? హింసాత్మక ఆందోళనలు చేశారు. భారత్ లో పోర్నోగ్రఫీ నిషేధంపై పిటిషన్‌ను నాలుగు వారాల తర్వాత విచారించడానికి సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ అంగీకరించింది. ?అయితే నవంబర్ 23న పదవీ బీఆర్ గవాయ్ విరమణ చేయనున్నారు.అశ్లీల చిత్రాలను పూర్తిగా నిషేధించాలని దాఖలైన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు తాము ప్రస్తుతం సిద్ధంగా లేమని సుప్రీంకోర్టు సోమవారం పేర్కొంది. నేపాల్‌లో సోషల్ మీడియా నిషేధంపై ఏమి జరిగిందో చూడండి అని వ్యాఖ్యానించింది. సోషల్ మీడియాపై ఆంక్షలు విధించిన తర్వాత జరిగిన హింసాత్మక నిరసనలను ప్రస్తావించింది. జెన్-జెడ్ వీధుల్లోకి వచ్చి హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని తెలిపింది.

## జోగి దంపతులను కస్టడీకి ఇవ్వండి

అమరావతి,నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏపీ ఎక్సైజ్‌శాఖ పిటిషన్ దాఖలు చేసింది. జోగి రమేశ్‌తోపాటు ఆయన సోదరుడు రాముని 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో అద్దేపల్లి సోదరులను ఎక్సైజ్ శాఖ రెండోసారి కస్టడీకి కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ ఈ నెల 6కి వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాముకు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండ్ విధించిన నేపథ్యంలో వారిద్దర్నీ విజయవాడ జైలు నుంచి నెల్లూరు జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్‌ను అరెస్టు చేసిన సిట్ అధికారులు.. తూర్పు ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో సుమారు

# కొత్త ఎమ్మెల్యే: అమిలినేని ఆపశోపాలు.. !

అనంతపురం:అనంతపురం జిల్లాలోని కీలకమైన నియోజకవర్గం కళ్యాణదుర్గం. ఇక్కడి నుంచి తొలిసారిగా గత ఎన్నికల్లో అమిలినేని సురేంద్రబాబు విజయం దక్కించుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తగా, ముఖ్యంగా పెట్టుబడిదారుడిగా కూడా సురేంద్రబాబు పేరు తెచ్చుకున్నారు.

దీంతో సునాయాసంగా గత ఎన్నికల్లో సీటు తెచ్చుకున్నారు. దీనికి తోడు టిడిపిలో నెలకొన్న అంతర్గత వ్యవహారాలు, వివాదాలు కూడా ఆయనకు అప్పట్లో టికెట్ వచ్చేందుకు కలిసి వచ్చాయి. ఇక గత ఏడాది జరిగిన ఎన్నికల్లో విజయం దక్కించుకున్న సురేంద్రబాబు ఇప్పుడు ఏ విధంగా పనిచేస్తున్నారు? అనేది ప్రశ్న.అంతేకాదు, అందరినీ ఎలా కలుపుకుని పోతున్నారు అనే విషయాన్ని పరిశీలిస్తే కొంతమేరకు ఆయనకు ఇబ్బందికర పరిణామాలే ఎదురవుతున్నాయని స్థానికంగా ఉన్న రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్న పనులను ఒక వర్గం వారికే కేటాయిస్తున్నారన్నది ప్రధానంగా వినిపిస్తున్న విమర్శ. అదేవిధంగా పార్టీ నాయకులతోకూడా కలివిడిగా లేరని వ్యక్తిగతంగా కలుసుకునేందుకు సమయం కూడా ఇవ్వడం లేదని టిడిపి నేతలు వాపోతున్నారు. మిశ్రమ ఫలితాలు వచ్చే కళ్యాణదుర్గం నియోజకవర్గం లో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు.దీంతో పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహించే విషయంలో కొందరు నాయకులు ఎమ్మెల్యే పై ఒత్తిడి చేస్తుండగా మరి కొందరు మాత్రం మౌనంగా ఉంటున్నారు. దీనివల్ల వైసిపి దూకుడు పెరుగుతుంది అన్నది నాయకులు చెబుతున్న మాట. ఈ పరిణామాలకు అడ్డుకట్ట వేయాలంటే ఎమ్మెల్యే ప్రజల మధ్యకు రావాలని, పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా వ్యాపారాల



పరంగా ఉన్న బిజీ కారణంగా రాలేకపోతున్నారన్నది వాస్తవం. ఆయన ఈ విషయాన్ని నిర్మొహమాటంగా అందరికీ చెబుతున్నారు.అయితే పార్టీకి కేటాయించాల్సిన సమయం కేటాయిస్తున్నామని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ఇస్తున్న సంక్షేమాన్ని ప్రజల మధ్యకు తీసుకు వెళుతున్నామని కూడా చెబుతున్నారు. కానీ కొంతమంది నాయకులు మాత్రం పదవుల విషయంలో తమకు ఎలాంటి సిఫారసులు చేయడం లేదని కూడా వాపోతున్నారు. మొత్తానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం లో కొత్త ఎమ్మెల్యేకి మిశ్రమ వాతావరణమే కనిపిస్తుండడం విశేషం. ఇది మాజీ మంత్రికి కలిసి వస్తుందన్న విషయాన్ని ఆయన కొట్టి పారేస్తున్నారు. వైసీపీ నేతలవి ఉత్తుత్తి ప్రచారాలేనని చెబుతున్నారు. ఏదేమైనాసురేంద్ర బాబు కొంత సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు సూచిస్తున్నారు.

# అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు



నల్లగొండ,సంక్షేమ హాస్టల్లో వసతి పొందే విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, అమ్మాయిలు అఘాయిత్యాలకు, కిడ్నాప్‌లకు గురికాకుండా బాధ్యతగా చూసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలంలోని బాలుర, బాలికల వసతి గృహాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, పాఠశాలకు వెళ్లేటప్పుడు బయట వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తించినట్లయితే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్వాహకులకు ఆమె సూచించారు. విద్యార్థులతో సమావేశం నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ఎవరైనా ఇబ్బంది కలిగించినట్లయితే పోలీసులకు వెంటనే తెలియజేయాలన్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించాలని, హెచ్‌డబ్ల్యూఓఎస్ హాస్టల్ నిర్వహణలో బాధ్యతగా మెలగాలని పేర్కొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com